ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 12 మే, 2025 | పేజీలు : 06


## ఎప్‌సెట్ ఫలితాలలో 'ఆల్ఫోర్స్' చరిత్రాత్మక విజయం



వివరాలు మెయిన్‌లో...

# కోట్లు కొల్లగొడుతున్న నల్లమట్టి దందా..

**ఒకే రోజు సీజ్ తెల్లారి యధావిధి..అందిన కాడికి దండుకున్న అధికారులు..**

**ఎమ్మెల్యే అనుచరుడు అండదండలు**

**ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ నుండి అక్రమంగా రవాణా..**

**అధికారుల 'మౌనం'.. దందాకు మార్గం సుగమం..?**







**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిలావర్పూర్ మండలంలోని గుండంపల్లి శివారులోని ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ నుండి బైంసా, నిర్మల్ వైపు వేలాది రూపాయల విలువైన నల్ల మట్టి,మొరం టిప్పర్ల ద్వారా పగలి పూటే అక్రమంగా తరలిస్తున్న వందల ట్రిప్పుల మట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వానికి కోట్ల రూపాయల రాయల్టీ నష్టం కలిగిస్తున్నా సంబంధిత శాఖలు మాత్రం మౌనంగా ఉండడం తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నది.

### నిత్యం సాగుతున్న అక్రమ రవాణా..

నిత్యం ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ నుండి మట్టి దందా దర్జాగా సాగుతున్నది.రెవెన్యూ,పోలీసు వాహనాలు అక్కడక్కడే గస్తీగా తిరుగుతున్నా..టిప్పర్ల ర్యాలీ అధికారులకు కనిపించడం లేదు.ఈ అక్రమ దందా అధికారులకు ఏమాత్రం తెలియదనుకుంటే పొరపా టే, కండ్ల ముందు మట్టి తరలుతున్నా స్పం దించకపోడంపైస్థానికులుమండిపడుతున్నారు.

### కాంటాక్ట్ నుండి భారీగా వసూల్..

కాంట్రాక్టర్ నుండి భారీగా మామూలు వసూల్ తీసుకొని,అధికారులు మౌనంగా పాటిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా తాసిల్దార్,పోలీసులు ఒకే రోజు సీజ్ చేసి తెల్లారితే యధావిధి నగపడంతో పోలీసులకు భారీ మొత్తము ముడుపులు అందయని అనే అనుమానాలు కూడా లేకపోలేదని పలువురు అంటూన్నారు.

### ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయం.. అక్రమార్కుకుల జేబుల్లోకి..

ప్రతి ట్రిప్పు మట్టికి మార్కెట్ విలువ వేలల్లో ఉంటే..రాయల్టీ రూపంలో ప్రభుత్వం అందాల్సిన ఆదాయం కూడా దక్కడం లేదు.అక్రమార్కులు అందిన కాడికి దోచుకుపోతున్నారు.బిల్లులు లేకుండా,నిబంధనలు విస్మరిస్తూ సాగుతున్న తవ్వకాలు ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా చేస్తున్నాయి.అధికారుల వైఖరిపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమ జేబుల కోసం పబ్లిక్ డబ్బును తాకట్టు పెడతారా..?అని ప్రజలు మండిపడుతున్నారు.తహసీల్దార్ సహా ఇతర శాఖల అధికారులు మౌనంగా ఉండడం దందా10 లారీలు,100 ట్రీప్పులు,10000 నుండి 12000 వరకు ఒక ట్రిప్ కు అన్నట్లుగా సాగు తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### అంతా బహిరంగమే కానీ..

పగటి పూటే బైంసా,నిర్మల్ జాతీయ రహదారి వెంబడి సాగుతున్న ఈ దందా బహిరంగంగానే సాగుతున్నది.కానీ అధికారుల నిద్రపోయినట్లు నటిస్తుండడం అధికార వ్యవస్థల వైఫల్యాలకు నిదర్శనంగా నిలుస్తున్నది.ఇప్పటదాకా ఈ మట్టి తవ్వకాలపై స్పందించపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### ఎమ్మెల్యే అనుచరుడి అండదండతో దందా..!

నిర్మల్ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు అండదండలతోనే మట్టి దందా జరుగుతుందని ఆ గ్రామాల ప్రజలు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు ఎండిపోయి బోరు,బావులు పూర్తిగా ఎండి పోయాయని, ఈ మట్టి తరలింపు వలన ఎంతో నష్టం జరుగుతుందని,అధికారులకు తెలిసి కూడా డబ్బుల కోసం,దానికి ఎమ్మెల్యే అనుచరుడు బెదిరింపులతో మట్టి అక్రమ దందా కొనసాగుతున్నాయి అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని మట్టిని అక్రమంగా తరలిపోకుండా కాపాడాలని అంటున్నారు.



# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం

### సెలవు దినాల్లో దర్జాగా ఆక్రమణ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను ఆపాలని కోరుతూ గతంలో నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన అక్బర్ హుస్సేన్ అనే వ్యక్తి ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూనగర్ గ్రామ శివారులో సర్వే నంబర్ 482/4 గల ఒక ఎకరా మూడు గుంటల స్థలంలో ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా నిజామాబాద్ కు చెందిన కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. సదరు సర్వే నంబర్‌లో గల భూమికి సంబంధించి హై కోర్టులో స్టే ఉందని అలాంటి భూమిలో ఎవరూ నిర్మాణాలు చేపట్టరాదని నిబంధనలు ఉన్నప్పటికీ అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. అయితే సెలవు దినం రోజు అధికారులెవ్వరూ స్థానికంగా ఉండరని దీంతో ఎలాంటి పనులైన చేయోచ్చని భావించి ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. దీనిపై ఫిర్యాదు కోసం గ్రామ పంచాయతీ సెక్రటరీకి చరవాణి ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు. అలాగే ఎడపల్లి ఎంపీఓ మన్మోహన్ శాస్త్రీ కు ఫోన్ చేయగా స్పందించిన ఆయన క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి చర్యలు తీసుకుంటామని తెలిపారని అక్బర్ హుస్సేన్ తెలిపారు. దీనికి స్థానిక పంచాయతీ సిబ్బంది ప్రోత్సహిస్తున్నారని అన్నారు.

# ప్రజల రక్షణ కోసమే పోలీసులు..




వివరాలు మెయిన్‌లో...

## ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

మంత్రి దామోదర రాజనర్సింహ



వివరాలు మెయిన్‌లో...

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** స్నేహితురాలి వివాహానికి వచ్చిన ఓ యువతి కారు ఢీకొన్న ఘటనలో నిండు ప్రాణాన్ని కోల్పోయిన సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి సుం దరగిరి గ్రామంలో ఆదివారం తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా జాబుదాపూర్‌కు చెందిన మౌనిక (23) అనే యువతి సుందరగిరిలో జరిగిన తన స్నేహితురాలి వివాహానికి స్నేహితులతో కలిసి వచ్చారు. మౌనిక తన స్నేహితుడు సంతోష్‌తో కలిసి సాయంత్రం నాలుగు గంటల సమయంలో సుందరగిరిలోని ఫంక్షన్‌హాలు ముందు రోడ్డు పక్కన బస్ కోసం చూస్తుండగా హుస్నాబాద్‌లోని ఓ వివాహానికి హాజరై తిరిగి కారులో కరీంనగర్‌కు తన కుటుంబసభ్యులతో వెళ్తున్న తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెంకు చెందిన శ్రీధర్ అనే వ్యక్తి అతివేగంగా వచ్చి వారిద్దరినీ ఢీకొట్టారు. ఈ సంఘటనలో మౌనిక తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా సంతోష్ అనే యువకుడికి తీవ్ర గాయాలు కాగా వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, చిగురుమామిడి ఎస్సై సదబోయిన శ్రీనివాస్ యాదవ్, ట్రైనీ ఎస్సై జగదీశ్వర్ అక్కడికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును అక్కడ ఉన్నవారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో కారు ముందు బాగం పూర్తిగా నుజ్జునజ్జయ్యింది. నిర్లక్ష్యంగా కారును అతివేగంతో నడిపిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తోటి విద్యార్థినికి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత



ప్రజాపక్షం / కోనరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2004,05 ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు తోటి విద్యార్థినికి ఆర్థిక సహాయం ఆదివారం అందించారు. వారు తోటి క్లాస్‌మెట్ పల్లిమక్క గ్రామానికి చెందిన మామిడి కవిత, భర్త మామిడి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, మామిడి గ్రీష్మ ప్రియ, మామిడి సాయి దీక్షిత ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇద్దరు కుమార్తెలు చదివించడానికి ఇబ్బందులు పడుతున్నారని, తోటి విద్యార్థులు 15వేలు రూ.లు ఆర్థికసహాయంగా అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కవిత కుమార్తెలు చదువులో ఉన్నత చదువులు చదివి, భవిష్యత్తులో మంచి ఉన్నత పదవులు పొందాలని, వారి తల్లి దండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. తోటి విద్యార్థులు ఎవరూ ఇబ్బందుల్లో ఉన్న వారికి స్నేహితులుగా అండగా ఉంటామని తెలిపారు. సహాయం చేసిన పూర్వ విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జిన్న అనిల్, కచ్చకాయల మహేష్, ఎర్రవెల్లి నరేష్, బాదవేని కనక సిద్దిరాములు, అలిపిరి మధు, జిన్నబాబు, మ్యాకల బాబు, ఎనగంటి రమేష్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఆపే ప్రయత్నంలో బాలుడి మృతి

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలోని కొనుగోలు కేంద్రం వద్ద ట్రాక్టర్ లో వరి ధాన్యం లోడ్ చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ కదలగా.. అక్కడే ఉన్న పందుల మహేందర్ (17) సంవత్సరాలు గల యువకుడు ఆపే ప్రయత్నం చేశాడు. ఈ సమయంలో ప్రమాదవశాత్తు జారీ కింద పడ్డాడు. దీంతో అతనిపై నుంచి ట్రాక్టర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు శ్రావణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కెవిపిఎస్ మద్దతు




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : దేశవ్యాప్తంగా మే 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించి సామాజిక శక్తులను ఈ సమ్మెలో భాగస్వామ్యం అయ్యే విధంగా వివిధ రూపాలలో కార్యక్రమాలు కొనసాగిస్తుందని సంఘం జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్మికుల కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి పనిదినాలను తగ్గించే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. మనువాద కార్పోరేట్ విధానాలను ప్రతిఘటిస్తూ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం మే 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మెకు అఖిల భారత స్థాయిలో దళిత శోషణ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం), అనుబంధ కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సమ్మెలో సామాజిక శక్తులను కూడగట్టి సామాజిక, కార్మిక, కర్షక, మైత్రికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి సాగర్, నగర కార్యదర్శి గాజుల కనకరాజు, జిల్లా సహాయ కార్యదర్శి దాసరి కనకేష్, నాయకులు, సంతోష్, కుమార్ తదితరులున్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరం ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగడానికి సిద్ధమవుతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆగడాలను అరికట్టాలన్నారు. ప్రభుత్వ అనుమతులు, కనీస మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు చర్యలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, పుస్తకాల దందాను ప్రారంభించాయని, అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జీవో నెంబర్ 42 ప్రకారం ప్రభుత్వ నిబంధన ప్రకారం అర్బన్‌లో, రూరల్‌లో ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం 20 శాతం వరకు ఇష్టానుసారం ఫీజులు పెంచుకోవడం వల్ల పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారుతుందన్నారు. దీనిపై విద్యాసంవత్సరం దృష్టిసారించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు లేని స్కూల్ గ్రౌండ్, విశాలమైన తరగతి గదులు, వెంటిలేషన్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు, అర్హత గల టీచర్ల వంటి అంశాలలో విద్యాసంవత్సరం మానిటరింగ్ చేయాలన్నారు. జీవో నెంబర్ 1, 10,92,42 లను అమలు చేసి డిజి, ఒలంపియాడ్, ఈటెక్నో వంటి ప్రభుత్వ అనుమతి లేని తోకపేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కొరకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఐఐటి, నీట్ తప్పుడు ర్యాంకులతో ప్రచారం చేస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అనుమతి లేని కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలల ముందు ప్రత్యక్షంగా ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు.

## హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజాపక్షం/కొత్తపల్లి : కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో ఆదివారం శ్రీరామ భక్త హనుమాన్ సహిత గణపతి దేవాలయంలో నూట ఎనిమిది సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని చాలీసా పారాయణ బృంద సభ్యుడు పెరుమాండ్ల కమల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గంగులకు ఆలయకమిటీ బాధ్యులు ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ పెరుమాండ్ల మొండయ్య గౌడ్, గురు స్వాములు రమణాచార్యులు, తిరుపతి గౌడ్, కమల్ గౌడ్, సాయికృష్ణ, రాజు, విక్రమ్, హనుమాన్ మాల ధారులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ప్రజాపక్షం/రామడుగు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1995–96లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 29 సంవత్సరాల తర్వాత ఒకేవేదికపై కలుసుకున్నారు. ఆదివారం పాఠశా లలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను శాలువా కప్పి సన్మానించుకున్నారు. ప్రధానోపాధ్యా యులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, రాజబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ టీ షర్టులు పంపిణీ



ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి మండల కేంద్రంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా పట్టణ కేంద్రంలోగల 9 వార్డు క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ షర్టులను చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పెరుమాండ్ల మహేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త గంగారెడ్డి, నాయకులు కల్లెపల్లి అరవింద్, 9వ వార్డు ఆటగాళ్లు, యువకులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపు క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ



ప్రజాపక్షం/గంగాధర : గంగాధర మండల కేంద్రంలో జరుగుతున్న ఉచిత క్రికెట్ సమ్మర్ క్యాంపులో ఆదివారం సిరిపురం సమ్మరాజు మెమోరియల్ కప్ మ్యాచ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ట్రైనీ ఎస్ఐ స్వాతి పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సహజమని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు, క్రీడలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. క్రీడలతో యువత మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సిరిపురం సమ్మరాజు 65 మంది యువ క్రీడాకారులకు టీషర్టులు స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్ఐ, గంగాధర క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.జాతీయ క్రీడాకారుడు రాగూర్ గంట విజయ్, కట్ల శ్రీనివాస్, గుజ్జేటి లవకుమార్, ఉపేందర్, గంట వివేక్, రామకృష్ణ తదితరులున్నారు.

## మంత్రి రాజనర్సింహకు స్వాగతం

ప్రజాపక్షం/కరీంనగర్: జగిత్యాల నుంచి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మంత్రితో పాటు కలిసి వచ్చిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాయకులున్నారు.

## ప్రజల రక్షణ కోసమే పోలీసులు..పలు గ్రామాల్లో పోలీసుల కవాతు



ప్రజాపక్షం/చిగురుమామిడి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు సుందరగిరి తదితర గ్రామాల్లో ఆదివారం తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం అనుమానిత వ్యక్తుల కదలికలపై ఆరా తీసి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ సదన్ కుమార్ మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్ సరిహద్దుల్లో జరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా ప్రజలలో అభద్రతా భావం తొలగించి విశ్వాసం నింపడానికి పోలీసుల కవాతు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనుమానితులు, అపరిచితులు కనబడినట్లు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో కులమతాలకతీతంగా దేశ భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలంతా ఏకతాటిపై నిలవాలన్నారు. ప్రజలు ఎవరూ అధైర్యపడద్దని, ప్రజల రక్షణ కొరకే పోలీసులు ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలు అప్రమత్తమై తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు.రోడ్డుపై వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేశారు. గ్రామాల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రయాణించేటప్పుడుజాగ్రత్తలు తీసుకోవాలని సిఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు శ్రీనివాస్ యాదవ్, ఎల్ఎండి ఎస్ఐ వివేక్, గన్నేరువరం ఎస్ఐ నరేందర్, ట్రైనీఎస్సైలు జగదీశ్వర్,అరుణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ నిరుద్యోగుల పాలిట శాపం

* షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి
* ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్ మహారాజ్






**ప్రజాపక్షం/కోనరావుపేట:** నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్దిదారుని సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం వల్ల అందని ద్రాక్షగానే మారుతుందని ధర్మసమాజ్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు అమర్ మహారాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమర్ మహారాజ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ పథకం ఆయా సంబంధిత శాఖ ప్రభుత్వ, ప్రయివేట్ బ్యాంకులు సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం ద్వారా యువత తీవ్రంగా నష్టపోతుందున్నారు. అసలు సిబిల్ స్కోర్ అంటేనే అవగాహన లేని ప్రజానీకానికి ఈ నిబంధన పెట్టడం సరిఅయిన పద్దతి కాదని దుయ్యబట్టారు. కరోనా కాలంలో ఆర్థిక వ్యవస్థ తగ్గడం మూలంగా యువత ఆన్‌లైన్ లోన్‌ల వైపు పోవడం మూలంగా క్రెడిట్ హిస్టరీ దెబ్బతిన్నదని అన్నారు. తక్షణమే సిబిల్ నుండి ప్రభుత్వం ఇటు బ్యాంక్ వారు పెద్ద మనస్సుతో ఆలోచించాలన్నారు. ఈ నిబంధనలు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మాట్లాడాలని కోరారు.

## నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు సత్కారం



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో శనివారం నూతనంగా ఎన్నుకున్న అధ్యక్ష,ఉపా ధ్యక్షులకు ఆదివారం శ్రీకన కాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శనిగారపు రవీందర్ శాలువాతో సత్కరించారు.నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు చింత కృష్ణ, మామిడిపల్లి శ్రీకాంత్ మాట్లాడు తూ ఎల్ల వేళలా అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మేదరి సంఘం మండల అధ్యక్షులు మామిడిపల్లి శ్రీనివాస్ ఆలయ కమిటీ కార్యదర్శి మామిడిపల్లి శంకర్ పాల్గొన్నారు.

## మొబైల్ ఫెర్టిలిటీ క్యాంపు ఒయాసిస్ ఫెర్టిలిటీ

జననీ యాత్ర ప్రారంభం



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** జగిత్యాల పట్టణంలో ఓల్డ్ హైస్కూల్‌లో భారతదేశంలోనే మెగా మొబైల్ ఫెర్టిలిటి క్యాంపు ఒయాసిస్ ఫెర్టిలిటి జననీ యాత్రను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్, తాజా మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మ ణ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, డా.పద్మిని, డా. శ్రీలత, డా.జిజ్ఞా, డా. సంయుక్త, మాజీ కౌన్సిలర్‌లు చుక్క నవీన్, తోట మల్లికార్జున్, కూతురు రాజేష్, నాయకులు డిష్ జగన్, చెట్‌పల్లి సుధాకర్, ఆనంద్, దుమాల రాజ్‌కుమార్, శ్రీనివాస్, కోటేశ్వర రావు, తొలిప్రేమ శ్రీనివాస్, ములసపు మహేష్, గట్టు రాజు, ప్రభాకర్‌రావు, లింగన్న, చిట్ల మనోహర్, జంగిలి శశి, గంగాధర్, ఒయాసిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరజవాన్ మురళీ నాయక్‌కు ఘన నివాళి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** పహల్గాంలో అమాయక భారతీయులను కాల్చి చంపిన పాకిస్తాన్ తీవ్రవాదుల చేసిన సంఘటనకు ప్రతికారంగా ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని తీవ్రవాద శిబిరాలపై దాడులు జరుపుతున్న మన భారత వీర సైనికులకు మద్దతుగా జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించడం జరిగింది.భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో జమ్ము కాశ్మీర్ సరిహద్దుల్లో పాక్ సైన్యం చేతిలో అమరుడైన ఆంధ్రప్రదేశ్ కు చెందిన మురళి నాయక్‌కు విశ్వహిందూ పరిషత్ ,భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వతులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కుంభకార్ అరుణ్,పట్టణ అధ్యక్షులు అంకం సతీష్,బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు ఎనగందుల రమేష్, గోరక్ష మండల అధ్యక్షులు జంగిలి సత్యం, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహి పాల్, లీడ్ ఇండియా 2020 సమన్వయ కర్త తాదూరి శ్రీనివాస్ చారి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్, ఉపాధ్యాయులు రామకృష్ణ రావు,న్యాయవాది చిర్ర దిలీప్,ప్రధాన ఉపాధ్యాయులు కొంద్ర తిరుపతి, కార్మిక శాఖ అధ్యక్షులు సామల వీరస్వామి,తదూరి వంశీ,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంగం కళ్యాణ్, మాటూరి విజయ్, మరుపాక లింగబాబు,కోల వెంకటేష్, సందీప్, శేఖర్, మణి, సాత్విక్,అశ్విత్ రుద్ర, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా పల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన చిట్యాల గణేష్ కొద్ది రోజుల క్రితం అకస్మాత్తుగా చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులకు ,రాఘవపట్నం, గంగాదేవి పల్లి గ్రామ ప్రజలు అలాగే వివిధ గ్రామాల వాస్తవ్యులు చందా రూ పకంగా జమ చేసిన 31,000 వేయి రూపా యలు గణేష్ కుటుంబ సభ్యులకు గ్రామస్థులు అందజేశారు. వారు మాట్లా డుతూ మానవత దృక్పథంతో ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారికి సహకారం అందించాలని ఓదార్చే మాటల కన్నా సహాయం చేసి చేతులు మిన్న అన్న నానుడిని నిజం చేస్తూ ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఆర్థిక సహకారం అందించాలన్నారు .మా ఇరు గ్రామాల ప్రజలు ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహకారం అందించడానికి ఎల్లవేళలా ముందుం టున్నారని అన్నా రు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి ,నాయకులు అంజయ్య , శ్రీకాంత్ ,మోహన్ రెడ్డి,రమేష్ ,మోహన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డుకున్నా ఆగని చెరువు మట్టిదందా..!

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి అనుకొని ఉన్న చెరువులో మట్టి దందాను అడ్డుకున్నప్పటికీ ఆగకుండా యథేచ్ఛగా అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారింది.జేసీబీలతో అయితే రాత్రి పగలు తేడా లేకుండా యథేచ్ఛగా చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపడుతుండటంతో భారీ గుంతలు ఏర్పడి చెరువులు ప్రమాదకరంగా మారుతున్నాయి. ముత్తారం మండలంఅడవి శ్రీరాంపూర్,అగ్రబాద్, ఊర చెరువుతో పాటు ఇంకా ఎన్నో చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి తరలింపు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో చెరువుల్లో పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. వర్షాకాలంలో వర్షాలు కురిసి చెరువులు నిండితే ఈ గుంతల్లో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. కొంతమంది గ్రామస్తులు అడ్డుపడ్డప్పటికీ యథేచ్ఛగా చెరువుల్లోని మట్టిని తవ్వుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేకుండా దళారులు మట్టి దందాకు పాల్పడుతున్నా పట్టించుకున్న వారే లేకుండా పోయారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రెవెన్యూ, నీటి పారుదల శాఖ, భూగర్భ జలవనరులు, భూగర్భగనుల శాఖ అధికార బృందం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ దందా నిర్వహించేవారు ఒక్కో ట్రాక్టర్ మట్టిని రూ. ఎనిమిది వందల వరకు విక్రయిస్తున్నారు. అక్రమ వ్యాపారులు ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో చేరుతున్నారు. ఆయా శాఖల అధికారులతో పరిచయాలు పెంచుకొని మట్టి దందాలు కొనసాగిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ చెరువు మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఆత్మకూర్ దమ్మన్నపేట గ్రామాలకు చెందిన శ్రీ భక్తంజనేయ ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం దేవస్థానంలో సమావేశమైన సభ్యులు ఆలయ కమిటీ అధ్యక్షులుగా జంగిలి తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులు మామిడిపెల్లి రమేష్, అత్తెన శివయ్య, జనరల్ సెక్రెటరీ పాదం నరేష్, క్యాషియర్ శివ శ్రీనివాస్, అనంతరం కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ,ఆలయ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నృసింహ జయంతి

* హజరైన మంత్రి దామోదర రాజనర్సింహ



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఆదివారం శ్రీ లక్ష్మి నృసింహ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతితిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ హజరై ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌తో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీ నృసింహ నవరాత్రోత్సవాలలో భాగంగా చివరి రోజైనా ఆదివారం నృసింహ జయంతి సందర్భంగా శ్రీ స్వామివారికి పురుషసూక్త, శ్రీ సూక్త, కల్పోక్త, న్యాసక పూర్వక షోడశోపచారాలు, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో, మన్యసూక్తముతో అభిషేక పూజలు, విశేష పూజలు నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని రాజగోపురములకు, శ్రీ స్వామివారలకు ప్రత్యేక పూలంకరణ జరిపారు. ముఖ్య అతిథిగా హజరైన మంత్రి రాజనర్సింహ, విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ శ్రీ స్వామివారి అభిషేకంలో, హోమంలో పాల్గొన్నారు. దేవస్థానం పక్షాన వారికి ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు శ్రీ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందించారు. జయంతి వేడుకలకు వివిధ జిల్లాల నుండి భారీ సంఖ్యలో భక్తులు హజరయ్యారు.

## పవర్ లిఫ్టింగ్‌లో ఐశ్వర్యకు బంగారు పతకం




**ప్రజాపక్షం/ధర్మపురి :** ఏషియన్ పవర్ లిఫ్టింగ్ యూనివర్సీటి ఛాంపియన్ షిప్ పోటీల్లో ధర్మపురి విద్యార్థినిలు అదిరే ప్రదర్శనతో పతకాలు కొల్లగొట్టారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరుగుతున్న ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆదివారం 52కిలోల కేటగిరిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ ధర్మపురి పట్టణానికి చెందిన శ్యాం రావు ఐశ్వర్య గోల్డ్ మెడల్ సాదించింది. ఐశ్వర్య ప్రస్తుతం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతొంది. అదే విధంగా ఇదే ఛాంపియన్ షిప్ పోటీలలో 76 కేజిల విభాగంలో పోటీపడ్డ మండలంలోని కమలాపూర్‌కు చెందిన కుమ్మరి పూజిత రజత పతకం సాధించింది. ఎస్ఆర్ఎల్ కాలేజిలో పూజిత బీకాం సెకండ్ ఇయర్ చదువుతుంది. ధర్మపురి మండలంలోని మగ్గిడి ఆదర్శ పాఠశాల పూర్వ విద్యార్థినిలైన వీరిని కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, పీడి తమ్మిడి రాజేందర్ అభినందించారు.

# ఎప్‌సెట్ 319 ర్యాంకు సాధించిన పంచ మహల్కర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** ఎప్‌సెట్ 2025 ఫలితాలలో నిజామాబాద్ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని పంచ మహల్కర్ రియా 319 ర్యాంకు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలవటం జిల్లాకు గర్వకారనమని నారాయణ కాశాల నిజామాబాద్ ఎజియం కుంట లక్ష్మారెడ్డి ప్రిన్సిపాల్ రవిగౌడ్ అన్నారు. ఆదివారం విడుదలైన ఎప్‌సెట్ ఫలితాలలో ఇంజనీరింగ్ విభాగంలో రియాక్ 319వ ర్యాంకు అగ్రికల్చర్ విభాగంలో వేములపల్లి హర్షిత్ 1314 తుమ్మల నిహాల్ 2553 అంబటి శర్వాని 3029 మాధవినాగ శ్రావ్య 4273, లవంగ వైష్ణవి 5082 , గొల్ల సాహిత్య 5429, కత్తి నిఖిల్‌కుమార్ 8432, ఆకుల సుహాస్ 8537 రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించి సత్కరించారు. పదివేల లోపు 10 ర్యాంకులు, 20 వేలలోపు 26 ర్యాంకులతో ఉత్తమ ప్రదర్శన కనబర్చారని తెలిపారు. 2025 జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 99.83 లాంటి జిల్లాలో అత్యధిక పర్సంటైల్ సాధించి వరుసగా రెండవ సంవత్సరం నారాయణ కాలేజీ విద్యార్థులు విజయ పథంలో నిలిచారన్నారు. ఇంటర్మీడియట్ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు అలాగే సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి జిల్లా ఖ్యాతిని ఎలుగెత్తి నిజామాబాద్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఏఓఎం శేఖర్, నారాయణ విద్యాసంస్థల జీఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు, కోర్ డీన్ వీరాంజనేయ ప్రసాద్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

**సాఫ్ట్‌వేర్ సంస్థను నెలకొల్పడమే లక్ష్యం పంచ మహల్కర్ రియా :**
నారాయణ కళాశాలలో బోధనతోనే ర్యాంకు సాధించాను. ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయి మార్కులు వచ్చినప్పుడే ఇంజనీరింగ్‌లో స్టేట్ ర్యాంకు ఖాయం అనుకున్నా. తల్లిదండ్రులు ఇద్దరు వైద్యులుగా చదువు విషయంలో ప్రోత్సహించారు. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ సంస్థను నెలకొల్పడం నా లక్ష్యం. నెలకొల్పి ఎంతో మందికి ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పిస్తాను.

## వధూవరులను ఆశీర్వదించిన రూరల్ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రూరల్‌నియోజకవర్గంలోని ఖానాపూర్ 1వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కొర్వ గంగనర్సయ్య కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను డాక్టర్ భూపతిరెడ్డి ఆశీర్వదించారు. ఆయన వెంట రైతు కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, రాష్ట్ర పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దిగ్విజయంగా పూర్తి




**ప్రజాపక్షం/దండేపలి:** దండేపల్లి మండలం జెవిఎన్ఆర్, జడ్‌పిఎస్ఎస్ ద్వారక ప్రభుత్వ పాఠశాల 19992000 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత కలుసుకున్న మిత్రులందరూ ఎంతో ఆనందంగా గడిపారు. 24 ఏళ్ల అనంతరం కలుసుకున్న బాల్య మిత్రులు ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమ ప్రస్తుత పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యార్థి దశలో జరిగిన సరదా సంఘటనలను నెమరువేసుకున్నారు. ప్రస్తుత సమాజంలోని ఒత్తిడితో కూడిన జీవితాలను కాసేపు మరచిపోయి, బాల్య మిత్రులతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించుకున్నారు. వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందం, మమత, రాంప్రసాద్, మౌళి, పద్మ మరియు స్కూల్ చైర్మన్ శంకరయ్య పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు రమేష్, ఎల్. మల్లేష్, ఎస్. మల్లేష్, సతీష్, టి. నరేష్, వెంకటరమణ, రవి, శ్రీధర్, శివ, సత్యనారాయణ, దుర్గయ్య, శంకర్, సుధాకర్, రాము, లక్ష్మి నారాయణ, బాలాజీ, శిరీష, సునీత, మంజుల, అనసూర్య, కమల, దీప తదితరులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయఢంకా



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ ఈఏపిసెట్ 2025 ఫలితాలలో వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. మండలోజు శ్రీవర్షిణి (అగ్రికల్చర్) 1316 జిల్లాలో టాపర్లుగా నిలిచారని వెక్టార్ విద్యాసంస్థల చైర్మన్ మధుసూదన్ జోషి తెలిపారు. ఆర్మూర్ చంద్రవదన్‌రెడ్డి 2532వ ర్యాంకు వినాయక్ జోషి 2660వ ర్యాంకు, అర్షుల్ వెన్నెల 3554 ర్యాంకు సాధించారని అదేవిధంగా బాశెట్టి సంజన 6218, ఉట్నూర్ స్నిగ్ధ 7291, గొర్ల ప్రణవ రాజ్ 7860, అల్లరి స్వాహిని 8700, కర్క హర్షితరెడ్డి 9610, రిషిక 9862 ర్యాంకు సాధించారని తెలిపారు. 36 మంది విద్యార్థులు 20 వేల లోపు ర్యాంకులు సాధించారని అత్యధిక శాతం ఉత్తమ ర్యాంకులతో అటు జెఈఈ, ఐపీఈ, ఎంసెట్‌లలో అద్భుతమైన ప్రతిభ కనబర్చి ఎన్నో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఇందూరుకు ఘన కీర్తిని తెచ్చిపెట్టారని, ఇది వెక్టార్ కళాశాల నిరంతరం విద్యార్థుల పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక ప్రణాళిక అంకితభావం గల ఉపాధ్యాయులు ఆదరణ గల తల్లితండ్రులు అంతకుమించి నిరంతరం నిర్విరామంగా శ్రమిస్తున్న విద్యార్థులు వెక్టార్ విజయానికి కారకులన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సంఘం సంతోష్, కందోళ్ల గజానంద్, కొండవీటి కార్తీక్, విద్యార్థులను అభినందించారు.

## ఎప్‌సెట్ ఇంజనీరింగ్ విభాగంలో 1959 ర్యాంకు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** వినాయక్‌నగర్‌కు చెందిన తక్కూరి హన్మాండ్లు కల్పన కుమారుడు సంజయ్ ఆదివారం విడుదలైన ఎఫ్‌సెట్ ఇంజనీరింగ్ విభాగంలో 1959 ర్యాంకు ఆసధించినట్లు తెలిపారు. సంజయ్ హైదరాబాద్‌లోని నారాయణ కళాశాల పాటి బ్రాంచ్‌లో చదివినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సంజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కారును ఢీ కొన్న కారు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** రోడ్డు మలుపు వద్ద ఓ కారును మరో కారు ఢీ కొన్న ఘటనలో రెండు కార్లు ధ్వంసమైన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ధూపల్లి గేట్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వేగంగా వెళ్తున్న కియా కారు జాన్కంపేట్ నుంచి ధూపల్లి వైపు వెళ్తున్న టాటా జస్ట్ కారును ధూపల్లి గేటు వద్ద మూల మలుపు వద్ద ఢీ కొట్టడంతో జస్ట్ కారు రోడ్డు ప్రక్కకు వెళ్లిపోయింది. ఈ ఘటనలో రెండు కార్లు ధ్వంసం కాగా ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు రెండు కార్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## లక్ష్మీ నృసింహ స్వామివారి కల్యాణం, జయంతి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** వైశాఖశుద్ధ త్రయోదశి శ్రీ నరసింహ స్వామి జయంతి పురస్కరించుకొని ఆదివారం ఎడపల్లి మండలం జాన్కంపేట్ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఒకేరోజు స్వామి వారి జయంతి, స్వాతి నక్షత్రం కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సాయంత్రం జయంతి సందర్భంగా స్వామి వారి ఉంజాల్ సేవ నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ నాయికం రాములు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె గోడ ప్రతుల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:** ఈనెల 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన గోడ ప్రతులను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సిలను అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పలు డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఆర్. త్రివేణి, సహాయ కార్యదర్శులు శంకర్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## రాజురలోని దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** రాజురలోని దుర్గామాత వద్ద పాకిస్తాన్ ఉగ్రమూక లు అంతమయ్యేందుకు భారత సైనికులకు శక్తిని ప్రసాదించడానికి పాకిస్తాన్ దుష్టులు అంత మవ్వాలని దుర్గామాతకు బిజెపి మహిళా నాయకులు సరస్వతి ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సరస్వతి ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ఉగ్రమూలను భారత సైన్యం మట్టి కరిపించి సైనిక శక్తిని చాటారని మరింత సైనికులకు శక్తి పెరిగేందుకు దుర్గామాతకు ప్రత్యేక పూజలు హోరతులు మహిళలతో కలిసి చేయడం జరిగిందని తెలియజేశారు.

## నూతన ముసాయిదా విధానాన్ని రద్దు చేయాలి




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం తెస్తున్న అగ్రి మార్కెట్ నూతన ముసాయిదా విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకవచ్చి ఆదాని, అంబానీలకు అప్పజెప్పాలని చూసిందని ఎస్‌కెఎం రాష్ట్ర కన్వీనర్ జిల్లా ఇన్‌చార్జి ప్రభాకర్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్ఆర్ భవన్‌లో ఎస్‌కెఎం జిల్లా కమిటీ సమావేశం కంజర భూమయ్య అధ్యక్షతన జరగగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పెట్టుబడిదారులకు అప్పజెప్పడానికి గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకవచ్చిందన్నారు. ఈ నల్ల చట్టాలకు నిరసనగా రైతులు విరోచితంగా అహింసాత్మకంగా 16 నెలలు ఢిల్లీ సరిహద్దులలో అనేక రూపాల్లో నిరసనలు నిర్వహించామన్నారు. ఈ ఉద్యమానికి తలవంచి మోదీ రైతులతో సంధి చేసుకుని నల్ల చట్టాలను రద్దు చేస్తున్నానని చెప్పి పార్లమెంట్ సాక్షిగా ఉద్యమకారులతో చర్చలు జరిపి రాతపూర్వకంగా హామీనిచ్చి ఉద్యమకారుల డిమాండ్లను ఒప్పుకుని వాటిని నేటికి అమలు చేయకపోవటం సిగ్గుచేటన్నారు. నేడు దొంగ చాటుగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో మార్కెట్ వ్యవస్థను ఆదాని లాంటి పెట్టుబడిదారులకు అప్పగించటానికి కుట్రలు చేస్తున్నాడన్నారు. కనుక ఎస్‌కెఎం జాతీయ కమిటీ పిలుపుమేరకు 20న జరిగే సమ్మెలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రైతు ఉద్యమాన్ని బలోపేతం చేసి పెద్దసంఖ్యలో రైతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌కెఎం జిల్లా నాయకులు రాజన్న, గంగాధర్, బాబన్న, సురేష్, గంగన్న పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** నిర్మల్ రూరల్ మండలంలోని చిట్యాల్ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భారత సైనికులకు ఆత్మ సైర్థ్యం నింపాలని ఆ దిశగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ మండల, గ్రామ కేంద్రాల్లో గల ఆలయాల్లో పూజ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు చిట్యాల్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, జమాల్, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, అనిల్, సత్యం చంద్రకాంత్, శ్రీకాంత్ రెడ్డి, రమేష్, సాదం అరవింద్, జుట్టు దినేష్, అయిండ్ల సాత్విక్, సాయేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భారత సైనికుల రక్షణార్థం బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** ప్రాచీన పంచ శివ లింగ ఆలయాలలో ఒకటైన లోకేశ్వర శివాలయంలో కేంద్ర,రాష్ట్ర భాజపా పార్టీ యొక్క పిలుపు మేరకు శాసనసభ సభ్యులు మాన్యశ్రీ పవర్ రామారావు పటేల్ యొక్క మార్గదర్శనకాల మేరకు భారత సైనికుల రక్షణార్థం,సైనికులకు ఉన్నత శక్తి సామర్థ్యాలు భగవంతుడు సమకూర్చాలని వారికి విజయం లభించాలని భారతదేవ పౌరులు సురక్షితంగా క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజ కార్యక్రమం అర్చన చేయించడం జరిగింది.కిష్టాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడికే సాయన్న అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్,మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు,మెండేశ్రీధర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిన్నారావు మండల ప్రధాన కార్యదర్శి కొండాపురం రాజశేఖర్ ఓబీసీ మండల అధ్యక్షుడు కైరి శ్రీకాంత్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రం విడుదల




**ప్రజాపక్షం / కాసిపేట :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం సందర్భంగా ఆదివారం సోమగూడెం భరత్ కాలనీలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ హైదరాబాద్‌కు చెందిన చాకపల్లి నివాసి ముడిమడుగుల శంకర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని చాటిపల్లి రాళ్లపేటలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ సంఘం నాయకులు దాగం మల్లేష్ నేత, ముడిమడుగుల మహేందర్, జంబి మహేందర్, ఆదివాసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ, బెల్లంపల్లి ఎంఎల్ఎ గడ్డం వినోద్ వెంకట్ స్వామి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ దాత ముడిమడుగుల విజయలక్ష్మి శంకర్ పాల్గొననున్నారని అన్నారు. అంబేద్కర్ వాదులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, దళితులు, ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ ఎంఐఎం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోధన్ పట్టణ ఎంఐఎం అధ్యక్షులు మీర్ ఇలియాస్ అలీ కోరారు. ఆదివారం బోధన్ పట్టణంలోని తన స్వగృహంలో పట్టణ అధ్యక్షులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాస్ అలీ మాట్లాడుతూ.. ఎంపీ అసదుద్దీన్ ఎవైసీ మలక్‌పేట్ ఎమ్మెల్యే అధ్యక్షుడు బాలాల ల ఆదేశాల మేరకు ఈనెల 13న మంగళవారం పట్టణంలోని రాకాసిపేట్‌లో గల మర్హాబా పంక్షన్ హాల్లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ విచ్చేస్తున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు పట్టణ ప్రజలు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం పట్టణంలోని జలాల్ బుఖారి దర్గాలో చాదర్ ను సమర్పించి స్వగృహం నందు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి హైమద్బిన్ మోసిన్, కోశాధికారి హబీబ్ ఖ ఆన్, అల్తాప్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రచారం..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:** వేసవి సెలవుల్లో పిల్లలు తమ బడిలో చేరాలని,అన్ని సౌకర్యాలు మా వద్దనే ఉన్నాయి మన మస్కాపూర్ ప్రభుత్వ స్కూల్లో చేరండి అంటూ ప్రత్యేకంగా ప్రచారం చేస్తూ,వినుత్న ప్రచారానికి తెర తీశారు.కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రచారం చేస్తూ,పాఠశాలను మరింత ముందుకు తీసుకెళుతున్నారు.నాణ్యమైన విద్యకోసం తమ పాఠశాలలో చేరాలని ఉపాధ్యాయులు వినూత్నంగా ప్రచారం చేస్తూ,పాఠశాలలోని ప్రత్యేకతను వివరిస్తూ ఆదివారం రోజున ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,టీచర్లు కుర్ల శేఖర్,వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్,కిషన్ ప్రసాద్ లు అభివృద్ధిని సూచిస్తూ 10 ప్లెక్సీలు దగ్గరుండి ఏర్పాటు చేశారు.ఇటీవలి పదవ తరగతి పలితాలు,పాఠశాలలో అనుభవజ్ఞులైన బోధకుల వివరాలు,పాఠశాలలోని సౌకర్యాలు,సాధించిన విజయాలు వివరిస్తూ ప్లెక్సీలు ఏర్పాటుచేశారు.ప్రభుత్వ బడి బాట కార్యక్రమం ప్రారంభం కాకముందే ముందస్తుగా మస్తాపూర్ ఉపాధ్యాయులు చేస్తున్న ఈ ప్రచారాన్ని పలువురు అభినందించారు.

## ఘనంగా హనుమాన్ పడి పూజ మహోత్సవం ..



**ప్రజాపక్షం/బైంసా:** కిసాన్ గల్లీ హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో రోక్డ హనుమాన్ మందిరంలో నిర్వహించిన హనుమాన్ పడి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొని పూజలు నిర్వహించారు.గురుస్వామి కోర్వచిన్నన్న ఆధ్వర్యంలో జరిగిన పూజ మహోత్సవం కమనీయంగా కొనసాగింది.హనుమాన్ మాలధారులు పాడిన పాటలతో పూజ ఘట్టం రామనామ స్మరణ తో మారు మ్రోగింది.హనుమాన్ మాల ధారణ తో ప్రతి ఒక్కరి జీవితం పరిపూర్ణం అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఎమ్మెల్యే తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు,బిజెపి పట్టణ అధ్యక్షుడు రావుల రాము,నాయకులు తుమోత దత్రాత్రి,కోర్వ శ్రీకాంత్,వెంగల్‌రావ్,పండిత్ రావ్ తదితరులు ఉన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అప్పగింత




**ప్రజాపక్షం/వాంకిడి:** వాంకిడి మండలంలోని కోమటిగూడకు చెందిన వీనేష్ పోగొట్టుకున్న రియల్ మీ మొబైల్‌ను, బంబారకు చెందిన బిక్కు పోగొట్టుకున్న శాంసంగ్ మొబైల్‌ను వాంకిడి పోలీసులు తిరిగి వారికి అప్పగించారు. బాధితులు వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వెంటనే స్పందించి సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్లను గుర్తించారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడినా ప్రతి ఒక్కరూ వెంటనే సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ మొబైల్స్‌ను ట్రేస్ చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్‌ను ఆయన అభినందించారు.

## ఘనంగా సామల సదాశివ మాస్టర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సామల సదాశివ మాస్టారు 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామల సదాశివ మాస్టారు విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘ నాయకులు సామల రాజన్న, ఎన్నం అశోక్, కట్కం మధూకర్, మామిడాల తిరుపతయ్య, హనుమాండ్ల కేదారి, బోగ సత్యానారాయణ, ముదిగొండ సాంబయ్య, కుసుమ చక్రపాణి, యలమద్ది కోటేశ్వర్రావు, అక్కినపెల్లి వాసు, దుబ్బ సత్యనారాయణ, కొంగ బాపు, సామల తోగులయ్య, బండారి వెంకటేశ్వర్లు, తౌటం చంద్రమౌళి, పరికిపండ్ల సురేందర్, పరికిపండ్ల హరి, హిమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** అమ్మ ఒడి ఎన్‌జిఒ అన్నదాత ప్రాజెక్ట్ టెక్నో డాన్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 326 వారాలుగా ఈ అన్నదాన కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ఆదివారం అన్నదానం చేసిన దాతకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాచకులకు, నిరుపేదలకు, అడ్డ కూలీలకు మరియు బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేసినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల, సువర్ణ, అమూల్య, గన్నెవరం తిరుమల చారి, చింతకుంట్ల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

